


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 12 సంచిక : 151 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం గురువారం 5 ఫిబ్రవరి 2026 వెల : 1/-రూ ॥

VOLUME :12 ISSUE :151 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM THU 5 FEBRUARY 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Visakhapatnam,Kakinada,Bapatla,NarasaraoPeta,Ongole,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur

# ముగిసిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ భేటీ

## రెండున్నర గంటలపాటు సాగిన చంద్రబాబు, పవన్ కల్యాణ్ సమావేశం

- వైసీపీ కుట్రలు, కూటమి సమన్వయంపై ప్రధానంగా చర్చ
- రాజ్యసభ స్థానాలు, నామినేటెడ్ పదవుల భర్తీపై సమాలోచనలు
- క్షేత్రస్థాయిలో ఉమ్మడి కార్యాచరణకు నిర్ణయం



**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మధ్య అమరావతిలో జరిగిన కీలక భేటీ ముగిసింది. ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నివాసంలో ఈ సమావేశం సుమారు రెండున్నర గంటల పాటు కొనసాగింది. రాష్ట్రంలో తాజా రాజకీయ పరిణామాలు, కూటమి పక్షాల మధ్య సమన్వయం, భవిష్యత్ కార్యాచరణ వంటి అనేక కీలక అంశాలపై ఇరువురు నేతలు సుదీర్ఘంగా చర్చించారు.ప్రధానంగా, వైసీపీ అనుసరిస్తున్న వైఖరి పైనే ఈ సమావేశంలో ఎక్కువగా చర్చ జరిగినట్లు తెలుస్తోంది. కుల రాజకీయాలను రెచ్చగొట్టడం ద్వారా వైసీపీ లబ్ధి పొందేందుకు ప్రయత్నిస్తోందని, ఆ పార్టీ పన్నుతున్న వ్యూహాలను సమర్థవంతంగా ఎదుర్కో వాలని ఇరువురు నేతలు నిర్ణయించుకున్నారు. వైసీపీ ట్రాప్‌లో పడకుండా కూటమి శ్రేణులను అప్రమత్తం చేసేందుకు ఉమ్మడి వ్యూహంతో ముందుకు సాగాలని తీర్మానించుకున్నారు. క్షేత్రస్థాయిలో టీడీపీ, జనసేన కార్యకర్తల మధ్య వైసీపీ చిచ్చు పెట్టేందుకు ప్రయత్నిస్తోందని, అందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఇరువురు నేతలు ఓ అభిప్రాయానికి వచ్చారు.ఈ భేటీలో రాజకీయ అంశాలతో పాటు పరిపాలనాపరమైన విషయాలు కూడా ప్రస్తావనకు వచ్చాయి. త్వరలో ఖాళీ కానున్న నాలుగు రాజ్యసభ స్థానాల భర్తీపై నేతలు ప్రాథమికంగా చర్చించినట్లు సమాచారం. అలాగే, చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న నామినేటెడ్ పదవుల భర్తీ ప్రక్రియను వేగవంతం చేయాలని కూడా నిర్ణయించినట్లు తెలుస్తోంది. వివిధ కార్పొరేషన్లకు ఛైర్మన్లతో పాటు డైరెక్టర్ల నియామకంపై కూడా సమాలోచనలు జరిపారు. టీడీపీ, జనసేన, బీజేపీ మధ్య క్షేత్రస్థాయిలో సమన్వయం మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ఈ సమావేశంలో అభిప్రాయానికి వచ్చినట్లు తెలుస్తోంది. తిరుమల లడ్డూ ప్రసాదం వంటి అంశాలపై వైసీపీ సోషల్ మీడియాలో చేస్తున్న విష ప్రచారాన్ని

- మిగతా2లో



# ఆ విషయం తెలియని వాళ్లు నాకు క్యాన్సర్ అని రాశారు

- క్యాన్సర్‌పై అవగాహన పెంచాలని మెగాస్టార్ పిలుపు
- నిర్లక్ష్యం వల్లే ముప్పు.. ముందస్తు గుర్తింపుతోనే రక్షణ
- తనకు జరిగిన కోలనోస్కోపీ టెస్టుపై ఆసక్తికర వ్యాఖ్యలు
- అవగాహన కోసం షార్ట్ ఫిలిమ్స్ తీస్తానన్న చిరంజీవి

- మిగతా2లో

# రాష్ట్రంలో జంగిల్ రాజ్ నడుస్తోంది



- అంబటి రాంబాబు ఇంటికి వెళ్లిన జగన్... కూటమి ప్రభుత్వంపై ఆగ్రహం
- మాజీ మంత్రి అంబటి రాంబాబు కుటుంబాన్ని పరామర్శించిన జగన్
- మూడేళ్లలో తిరిగి అధికారంలోకి వస్తామని కూటమికి ఘాటు హెచ్చరిక
- టీడీపీ శ్రేణుల దాడిలో ధ్వంసమైన అంబటి ఇంటిని, వాహనాలను పరిశీలన
- తిరుమల నెయ్యి వివాదంపై స్పందిస్తూ చంద్రబాబుపై విమర్శలు

**పెన్ పవర్ డెస్క్:** గుంటూరులో మాజీ మంత్రి అంబటి రాంబాబు కుటుంబాన్ని వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఖూనీ అయిపోయిందని, జంగిల్ రాజ్ నడుస్తోందని జగన్ తీవ్రంగా విమర్శించారు. దాడులు చేసిన వారిని వదిలేసి, బాధితులపైనే కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.బుధవారం నాడు గుంటూరు పర్యటనలో భాగంగా, ఇటీవల దాడికి గురైన అంబటి నివాసానికి వెళ్లిన జగన్, ధ్వంసమైన ఇంటిని, వాహనాలను పరిశీలించారు. గుడి నుంచి వస్తున్న అంబటిపై

- మిగతా2లో



# పవన్ ఆంధ్రాలో రాజకీయాలు చేసుకోవాలి..

## ఇక్కడ ఆయన మాట విని ఓటేసే వారు లేరు: మహేశ్ గౌడ్

- తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ తరపున పవన్ ప్రచారం చేస్తారంటూ వార్తలు
- పవన్ తెలంగాణ వ్యతిరేకి అని ఆరోపించిన మహేశ్ గౌడ్
- పవన్‌ను బీజేపీ నేతలు 'భిక్షాం దేహీ' అని అడిగారంటూ ఎద్దేవా

- మిగతా2లో



# మాకంటే వారి వద్దే శక్తిమంతమైన ఆయుధాలు

- బలూచ్ తిరుగుబాటుదారుల వద్ద అమెరికన్ అడ్వాన్స్‌డ్ ఆయుధాలు ఉన్నాయి
- బలూచ్ తిరుగుబాటుదారుల వద్ద ఉన్న ఆయుధాలు తమ సైన్యంలో కూడా లేవన్న ఆసిఫ్
- ఈ ఆయుధాలు వారికి ఎక్కడి నుంచి వస్తున్నాయన్న పాక్ రక్షణ మంత్రి
- వీరిపై పాక్ సైన్యం పూర్తి స్థాయిలో దాడి చేస్తుందని వెల్లడి

- మిగతా2లో

# 2.5 కోట్ల ఆధార్ కార్డులను డీయాక్టివేట్ చేసిన కేంద్రం

- గుర్తింపు మోసాలను అరికట్టేందుకు కేంద్రం చర్యలు
- దేశవ్యాప్తంగా మరణించిన 2.5 కోట్ల మంది ఆధార్ నంబర్ల రద్దు
- పార్లమెంటులో వెల్లడించిన కేంద్ర మంత్రి జితిన్ ప్రసాద
- ఆధార్ భద్రతకు బయోమెట్రిక్ లాక్, ఫేస్ అథెంటికేషన్ ఫీచర్లు
- డేటాబేస్ శుద్ధీకరణలో భాగంగా యూఐడీఏఐ ఈ నిర్ణయం




- మిగతా2లో


# ఎన్‌హెచ్ఆర్‌సీని ఆశ్రయించిన వైసీపీ

- ఏపీలో తమ నేతలపై దాడులంటూ ఎన్‌హెచ్ఆర్‌సీకి ఫిర్యాదు
- మాజీ మంత్రుల ఇళ్లపై దాడులు, దళిత కార్యకర్త హత్యపై విచారణకు విజ్ఞప్తి
- రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయని, రాజ్యాంగ వ్యవస్థ బలహీనపడిందని ఆరోపణ
- తమ ఫిర్యాదుపై కమిషన్ సానుకూలంగా స్పందించిందని తెలిపిన వైసీపీ నేతలు
- ఏపీకి నిజనిర్ధారణ కమిటీని పంపే అవకాశం ఉందని వెల్లడి

**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్‌లో తమ పార్టీ నేతల ఇళ్లపై జరిగిన దాడులు, ఒక దళిత కార్యకర్త హత్య ఘటనలపై వైసీపీ జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్ఆర్‌సీ)ని ఆశ్రయించింది. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా విఫలమయ్యాయని, మానవ హక్కుల ఉల్లంఘనలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ సమగ్ర విచారణ జరపాలని కోరింది.బుధవారం నాడు ఢిల్లీలో వైసీపీ బృందం ఎన్‌హెచ్ఆర్‌సీ ఛైర్‌పర్సన్ జస్టిస్ వి. రామసుబ్రమణియన్‌ను

- మిగతా2లో





# ప్రభుత్వాలు శాశ్వతం కాదు

## రాజ్యసభలో కమల్ హాసన్ తొలి ప్రసంగం

- రాజ్యసభలో తొలిసారి ప్రసంగించిన నటుడు, ఎంపీ కమల్ హాసన్
- సినిమా ద్వారానే తాను పార్లమెంటుకు వచ్చానని వెల్లడి
- ఏ ప్రభుత్వమూ శాశ్వతం కాదని, అధికారం అశాశ్వతమని వ్యాఖ్య
- ద్రావిడ నేతలు పెరియార్, అన్నాదురైలను గుర్తు చేసుకున్న కమల్
- ప్రగతిశీల ప్రజాస్వామ్యంతో యువత ఎదగాలని పిలుపు

ప్రముఖ నటుడు, మక్కల్ నీది మయ్యం (ఎంఎన్ఎం) అధినేత కమల్ హాసన్ రాజ్యసభలో తన తొలి ప్రసంగంతో ఆకట్టుకున్నారు. బుధవారం నాడు బడ్జెట్ సమావేశాల్లో

- మిగతా2లో



# వెనుకబడిన వర్గాలను మైక్రో ఎంట్రప్రెన్యూర్లుగా తీర్చిదిద్దాలి

- ఆదరణ-3 ద్వారా కులవృత్తులకు ఆధునిక పరికరాల పంపిణీకి చర్యలు
- రూ.60 కోట్ల సాస్కీ నిధులతో బీసీ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణం
- బీసీ హాస్టళ్లలో మార్చిలోగా ఆర్వో ప్లాంట్ల ఏర్పాటుకు నిర్ణయం
- 6 జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ స్కూళ్లను జూనియర్ కాలేజీలుగా అప్‌గ్రేడ్

- మిగతా2లో

వెనుకబడిన వర్గాలను (బీసీ) కేవలం సంక్షేమ లబ్ధిదారులుగా పరిమితం చేయకుండా, వారిని సూక్ష్మ పారిశ్రామికవేత్తలుగా (మైక్రో ఎంట్రప్రె న్యూర్లు), ఎంఎస్ఎంఈలుగా తీర్చిదిద్దడమే లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఇందుకు అనుగుణంగా పటిష్టమైన కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. బుధవారం సచివాలయంలో బీసీ సంక్షేమ శాఖపై ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. కులవృత్తుల వారికి ఆధునిక సాంకేతికతను అందించే లక్ష్యంతో 'ఆదరణ-3' పథకం ద్వారా ఆధునిక పనిముట్లను పంపిణీ చేసేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. విద్యా రంగంలో బీసీ విద్యార్థులకు అత్యుత్తమ మౌలిక వసతులు కల్పించడంపై

# తెలుగు రాష్ట్రాల్లో భారీగా ఎయిడ్స్ మరణాలు..




## ఐటీ రంగంలో విస్తరిస్తున్న హెచ్ఐవీ

- 2020-24 మధ్య కాలంలో ఎయిడ్స్ కారణంగా దేశ వ్యాప్తంగా 1.81 లక్షల మంది మృతి
- ఏపీలో 32,642 మంది... తెలంగాణలో 11,498 మంది మృతి
- విదేశీ తరహా జీవనశైలి వల్ల ఐటీ రంగంలో విస్తరిస్తున్న వైరస్

- మిగతా2లో

# నేడు "కేజీబీవీ" లో విజ్ఞాన సదస్సు...!



**ముఖ్యఅతిథియండమూరి వీరేంద్రనాథ్**


**కొయ్యూరు, పెన్ పవర్ ఫిబ్రవరి 4 :**నేను సైతం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో, అల్లూరి జిల్లా పోలీసు శాఖ వారి సహాయంతో ఈనెల 5 గురువారం అనగా రేపు మండల కేంద్రంలో ని కేజీబీవీ ఆవరణలో విజ్ఞాన సదస్సు నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమానికి ప్రముఖ నవలసినీ రచయిత యండమూరి వీరేంద్రనాథ్ ముఖ్య అతిథులుగా పాల్గొని 9, 10 తరగతిల విద్యార్థులకు మనోవిజ్ఞానాన్ని అందిస్తారని నేను సైతం చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి శివప్రసాద్, కొయ్యూరు, మంప ఎస్సైలు కిషోర్ వర్మ, శ్రీనివాస్ తెలిపారు. కావున ఈ సదా అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# జిల్లా పర్యాటక అభివృద్ధికి సమగ్రమైన ప్రణాళికలు తయారు చేయాలి

## జిల్లా టూరిజం కౌన్సిల్ సమావేశంలో అధికారులకు జిల్లా కలెక్టర్ ఎస్ దినేష్ కుమార్ ఆదేశం





**పాడేరు, పెన్ పవర్ ,ఫిబ్రవరి 04 :** అల్లూరి సీతారామరాజు, పోలవరం జిల్లాలలో పర్యాటక ప్రాజెక్టులు త్వరితగతిన అభివృద్ధి చేసే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా పర్యాటక కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాను పర్యాటకంగా మరింత అభివృద్ధి చేయుటకు వివిధ పర్యాటక ప్రాజెక్టుల పనుల పురోగతిని రెండు జిల్లాల అధికారులను అడిగి తెలుసుకున్నారు.

జిల్లాలో టూరిజం అభివృద్ధి పరుచుటకు పర్యాటక శాఖ , పంచాయతీరాజ్ , ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వారు, పరిశ్రమల శాఖ, మూడు ఐటిడిఏ పరిధిలోని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారులు, పంచాయతీ అధికారులు, సమన్వయంతో పని చేయాలన్నారు. జిల్లాలో పీఎం జుగా పథకంలో భాగంగా గిరిజన హోమ్ స్టే టూరిజం ను అభివృద్ధి చేయుటకు జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, జిల్లా పంచాయతీ శాఖ ఎక్కువ బాధ్యత తీసుకోవాలన్నారు. ముందుగా ఐదు క్లస్టర్ల పరిధిలో ప్రముఖ పర్యాటక ప్రదేశాలైన అరకు, అనంతగిరి, దుంబ్రిగూడ, లమ్మసింగి, మారేడుమిల్లి ప్రాంతాలలో సిల్వర్ హోమ్ స్టేల ప్రారంభానికి చర్యలు చేపట్టాలని, కనీస సౌకర్యాలు కల్పించాలన్నారు. హోమ్ స్టైల్ ఆతిథ్యం తో పాటు ఆ ప్రాంతం యొక్క సంస్కృతి సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, గిరిజనుల జీవన విధానాలు అతిథులకు తెలిపే విధముగా నిర్వాహకులకు ఆ ప్రాంత ప్రజలకు యువతకు శిక్షణ ఇప్పించాలన్నారు.

ప్రతి స్వర్ణ గ్రామం - స్వర్ణ వార్డు సచివాలయాల పరిధిలో ఉన్నటువంటి ఇంజనీరింగ్ అసిస్టెంట్ ను మండల అసిస్టెంట్ టూరిజం డెవలప్మెంట్ ఆఫీసర్ గా నియమించి పర్యాటక ప్రాజెక్టులను ముందుకు తీసుకువెళ్లాలన్నారు. హోం స్టేల నిర్మాణం పై అవగాహన కొరకు ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా చౌంపి గ్రామంలో ఏర్పాటు చేసిన హోమ్ స్టే లను పరిశీలించాలనున్నారు. హోమ్ స్టేల అనుమతి కొరకు జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఆన్లైన్ ద్వారా రిజిస్ట్రేషన్లు ను చేపట్టడం ద్వారా హోమ్ స్టేల అనుమతిని సులభతరం చేయవచ్చునన్నారు. డిఆర్డిఏ ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల నేతృత్వంలో ఎక్కువ హోమ్ స్టే లను ఏర్పాటు చేయడం ద్వారా మహిళా సాధికారతను సాధించవచ్చునన్నారు.

ఫిబ్రవరి 20వ తేదీ నాటికి 41 హోమ్ స్టేలను పర్యాటకులకు అందుబాటులో ఉంచాలన్నారు.

జిల్లాల వ్యాప్తంగా ఉన్న పర్యాటక ప్రదేశాల్లో ప్లాస్టిక్ వస్తువుల వాడకాన్ని నిషేధించాలని, ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయాలని జిల్లా పంచాయతీ అధికారులను ఆదేశించారు. అరకు, మారేడు మిల్లి ప్రాంతాల్లో సమగ్ర పర్యాటక సమాచార సెంటర్లను ఏర్పాటుచేసి జిల్లా పర్యాటకానికి సంబంధించిన సమగ్ర సమాచారాన్ని పర్యాటకులకు అందుబాటులో ఉంచాలన్నారు. ప్రముఖ పర్యాటక దర్శనీయ ప్రాంతాలలో ఆ ప్రాంతం యొక్క విశేషాలు తెలిపే విధముగా పర్యాటక ప్రదేశాల మ్యాపులు, సైన్ బోర్డులు, రూట్ మ్యాప్ లు ఏర్పాటు చేయాలన్నారు. ఆయా బోర్డులలో రిజర్వ్ ఫారెస్ట్, జాతీయ పార్కులు, సాంప్రదాయ ప్రాంతాలలో పర్యాటకులు ఏమి చేయాలో ఏమి చేయకూడదు స్పష్టంగా తెలియజేయాలన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో వంజంగి, జోల పుట్టు, పోలవరం జిల్లాలో భూపతిపాలెం రిజర్వాయర్ ప్రాంతాలలో వాటర్ స్పోర్ట్స్ టూరిజం డెవలప్మెంట్ చేయుటకు సంబంధిత అనుమతులు మంజూరు చేసే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా ఇన్చార్జ్ జాయింట్ కలెక్టర్ ను ఆదేశించారు.

టూరిజం ప్రాజెక్టుల ఏర్పాటులో స్థానిక గిరిజన యువతకు ఉపాధి కల్పించాలన్నారు. పర్యాటక ప్రదేశాలలో కనీస మౌలిక వసతులైన, త్రాగునీరు, రెస్ట్ రూమ్స్, లైటింగ్, రిఫ్రెష్మెంట్ స్టోర్స్, ఫస్ట్ ఎయిడ్ కిట్స్, వెయిటింగ్ రూమ్స్, డ్రెస్సింగ్ రూమ్స్ కల్పించాలన్నారు. జిల్లాలో పర్యాటక ప్రదేశాల్లో జరుగుతున్న ఆర్థిక లావాదేవీలపై పారదర్శకత కొరకు ప్రతి సంవత్సరం ఆడిట్ నిర్వహించే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా ఆడిట్ అధికారులకు సూచించారు. జిల్లా అధికారులు స్థానిక గ్రామ ప్రజా ప్రతినిధులతో యువతతో సమన్వయం చేసుకొని సమస్యలు అధిగమించాలన్నారు. బొర్రా గుహలు నందు ఏర్పాటు చేసిన జిప్ లైన్ కు సమాంతరంగా కైలాసగిరి గ్లాస్ బ్రిడ్జి తరహాలో గ్లాస్ బ్రిడ్జ్ ఏర్పాటు చేయుటకు, బొర్రా గుహలో ఉన్నటువంటి రెండవ గుహను ఓపెన్ చేసి నిపుణుల సూచనలతో టర్కీ దేశం తరహాలో కేవ్ రెస్టారెంట్ ను ప్రారంభించుటకు సాధ్యా సాధ్యాలను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు.

జిల్లాలో కాశీ పట్టణంలో స్కై లాంజ్, జిప్ లైనర్, గాలికొండ వ్యూ పాయింట్ లో జిప్ లైనర్ ప్రారంభించుటకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఉన్నటువంటి జాతీయ రహదారుల 20, 30 కిలోమీటర్ల పరిధిలో ఈవీ చార్జింగ్ స్టేషన్స్, పెట్రోల్ బంకులు, రెస్ట్ రూమ్స్, రెస్టారెంట్లు, స్థానిక గిరిజన ఉత్పత్తులతో నిర్వహించే దుకాణ సముదాయాలు, కేఫ్టీరియాలు 24 గంటలు అందుబాటులో ఉండే విధంగా ఎకరా పరిధిలో వాణిజ్య సముదాయాలను ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో కార్వాన్ టూరిజం అభివృద్ధి పరుచుటకు అటవీ ఆ శాఖ ఆమోదంతో అనుమతులు పొందాలన్నారు. పోలవరంలో ప్రముఖ ఎకో పర్యాటక కేంద్రమైన గుడిసెలో మౌలిక వసతులు కల్పన కొరకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఫారెస్ట్ అధికారులకు సూచించారు. తారాబు జలపాతం అభివృద్ధి కొరకు సమగ్రమైన ప్రణాళికతో ముందుకెళ్లాలని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్, పాడేరు ఐటిడిఏ పిఓ తిరుమణి శ్రీ పూజ, ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ రీజినల్ డైరెక్టర్ కళ్యాణి, డివిజనల్ మేనేజర్ జగదీష్, జిల్లా పర్యాటక అభివృద్ధి అధికారి దాసు, పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కొండయ్య పడాల్, జిల్లాఏ విద్యాశాఖ అధికారి కృష్ణారావు, అటవీ శాఖ అధికారులు, మండల అభివృద్ధి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శిని కలిసిన గొర్లె వీర వెంకట్




**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఫిబ్రవరి 4:**అల్లూరి సీతారామరాజు జిల్లా జనసేన పార్టీ అరకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గొర్లె వీర వెంకట్ బుధవారం మంగళగిరిలోని జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి రామ్ తల్లూరిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లాలో జనసేన పార్టీ విస్తరణ, పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలపై పలు అంశాలను చర్చించినట్లు సమాచారం.

# ఎన్.ఏ.డి ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ పరిశీలించిన ప్రభుత్వ విప్ గణబాబు





**✷ ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు**

**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, ఫిబ్రవరి 4 :**నగర ప్రజలకు ట్రాఫిక్ సమస్యలు లేకుండా సురక్షితమైన, సౌకర్యవంతమైన రవాణా అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గణబాబు అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఈ రోజు ఆయన కాకానినగర్ పరిధిలోని ఎన్.ఏ.డి రైల్వే ఓవర్ బ్రిడ్జ్ (ఆర్.ఓ.బి) వద్ద నిర్మాణంలో ఉన్న ఫుట్ ఓవర్ బ్రిడ్జ్‌ను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. పరిశీలన సమయంలో బ్రిడ్జ్ నిర్మాణ పనుల పురోగతి, నాణ్యత, భద్రతా ప్రమాణాలు, ప్రజలకు కలిగే సౌకర్యాలపై అధికారులను వివరంగా అడిగి తెలుసుకున్నారు. రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో ట్రాఫిక్‌కు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రజలు సులభంగా రాకపోకలు సాగించేలా ఫుట్ ఓవర్ బ్రిడ్జ్‌ను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.

అలాగే నిర్మాణ పనులు పూర్తయ్యే వరకు తాత్కాలిక ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని, పాదచారుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పనులు పూర్తి చేయాలని, అవసరమైతే అదనపు సిబ్బందిని వినియోగించాలని సూచించారు.

ఈ పరిశీలన కార్యక్రమంలో సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు, మున్సిపల్ మరియు ట్రాఫిక్ విభాగాలకు చెందిన సిబ్బంది పాల్గొన్నారు. ప్రజాప్రయోజనాల దృష్ట్యా ఈ ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ అత్యంత కీలకమని, త్వరలోనే ఇది ప్రజలకు అందుబాటులోకి వస్తుందని ప్రభుత్వ విప్ గణబాబు తెలిపారు.

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసిఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## ఉపాధ్యాయుడు మృతికి సంతాపం తెలిపిన గిరిజన ఉద్యోగుల సంఘంజిల్లా అధ్యక్షుడు మాసాడ ఈశ్వరరావు.

**పాడేరు, పెన్ పవర్,ఫిబ్రవరి 4:** అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట ప్రభుత్వ పాఠశాలలో మాథ్స్ పాఠశాల సహాయకుడిగా విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుడు గుల్లెలి సింహాచలం నాయుడు హఠాన్ మరణం చెందడం జరిగింది.

ఈ విషయం తెలుసుకొని గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు హాజరై భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. వారి కుటుంబానికి పరామర్శించి మనోధర్యం కల్పించి వారి కుటుంబ సభ్యులకు చిరు ఆర్థిక సహాయాన్ని అందించారు.

ఈ కార్యక్రమానికి కోశాధికారి వలనైని కొండలరావు అసోసియేట్ అధ్యక్షులు పలాసి తిరుపతిరావు సంయుక్త కార్యదర్శి కూడా ఈశ్వరరావు, పాడేరు మండల అధ్యక్షులు సాగిన కేశవరావు తదితరులు పాల్గొనరు.



# మధురవాడ 6వ వార్డు అభివృద్ధిపై కార్పొరేటర్ ప్రియాంక ఘాటు విజ్ఞప్తులు






- బడ్జెట్ సమావేశంలో 8 కీలక సమస్యలపై వినతులు
- త్వరలో పరిష్కారానికి మేయర్, కమిషనర్ హామీ

**భీమిలి, పెన్ పవర్, ఫిబ్రవరి 04 :** విశాఖ జిల్లా గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో కార్పొరేటర్లతో 2026 బడ్జెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మధుర వాడ జోన్ 6వ వార్డు కార్పొరేటర్ డా. ముత్తంశె ట్టి ప్రియాంక తమ వార్డులో నెలకొన్న పలు కీలక సమస్యలను ప్రస్తావిస్తూ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని విశాఖ మేయర్ పీలా శ్రీనివాసరావు, గ్రేటర్ మున్సిపల్ కమిషన ర్ కేతన్ గార్గ్‌కు వినతిపత్రాలు సమర్పించారు.

6వ వార్డు పరిధిలోని 38వ సచివాలయం పరి ధిలో జె.ఎన్.ఎన్.యు.ఆర్.ఎమ్ (కే2) కాలనీలో సుమారు 3 వేల మంది నివాసితులు ఉన్నారని, అక్కడ అంగన్వాడీ కేంద్రం లేకపోవడంతో గర్భి ణీ స్త్రీలు, చిన్నారులు సుమారు 1.5 కిలో మీటర్లు దూరం రేషన్ కోసం వెళ్లాల్సి వస్తోందని వివరించారు. కాలనీలో వెంటనే అంగన్వాడీ కేంద్రం ఏర్పాటు చేయాలని కోరారు.అలాగే కొమ్మాది గ్రామంలో పెండింగ్‌లో ఉన్న 100 అడుగుల బి.టి రోడ్డు నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలని, కే2 కాలనీలో కళ్యాణ మండపం లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారని, అక్కడ కళ్యాణ మండపం నిర్మాణం అవసరమని వినతిపత్రంలో పేర్కొన్నా రు.38వ సచివాలయం పరిధిలో కే2 కాలనీ చుట్టుపక్కల ఖాళీ స్థలాల్లో తుప్పలు అధికంగా పెరిగి విషసర్పాలు సంచరిస్తుండటంతో స్థాని కులు భయాందోళనకు గురవుతున్నారని, తు ప్పలు తొలగించి పార్కు, ఓపెన్ జిమ్ నిర్మించా లని కోరారు. కొమ్మాది, జె.ఎన్.ఎన్.యు.ఆర్. ఎమ్ అమరావతి కాలనీ, కే2, కే3 కాలనీల్లోని ఇళ్లకు ఇంటిపన్నులు విధించి లబ్ధిదారులకు చట్టబద్ధ హక్కులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

ఇళ్లపై ఉన్న వాటర్ ట్యాంక్‌లలో నాచు పట్టడం తో తాగునీరు కలుషితమవుతోందని, ప్రజలు నీటి ప్లాంట్లకు వెళ్లి నీరు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని, పేద--మధ్యతరగతి కు టుంబాలపై ఇది భారంగా మారిందని తెలిపారు. ఓపెన్ ట్యాప్‌ల ద్వారా శుద్ధి చేసిన మంచినీటి సరఫరా కల్పించాలని కోరారు.కొమ్మాది, రేవళ్ల పాలెం, బక్కన్నపాలెం గ్రామాల్లో రైతుల భూ ములను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని హుద్ హుద్ తుపాన్ సమయంలో నష్టపరిహారం ఇవ్వలేదని, అనంతరం అసోసియేషన్లకు భూములు కేటాయించి గృహాలు నిర్మించినప్పటి కీ ఇప్పటివరకు రైతులకు గానీ లబ్ధిదారులకు గానీ ఇళ్లు కేటాయించలేదని పేర్కొన్నారు. శిథి లావస్థకు చేరుకున్న ఆ గృహాలను రైతులకు నష్టపరిహారంగా కేటాయించాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా కొమ్మాది గ్రామం దరి ఎస్సీ కాలనీకి ఆనుకుని ఉన్న సర్వే నెం. 159/1 రులో గత 30 ఏళ్లుగా పాకలు వేసుకొని జీవనం సాగిస్తున్న నిరుపేద కుటుంబాలకు ఇళ్ల పట్టాలు మంజూరు చేసి ఇళ్ల నిర్మాణం చేపట్టాలని కోరారు.

కార్పొరేటర్ ప్రియాంక సమర్పించిన వినతులపై మేయర్ పీలా శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ కేతన్ గార్గ్ సానుకూలంగా స్పంది స్తూ, సమస్యలను పరిశీలించి త్వరలోనే పరి ష్కార చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.




# ప్రతి ఒక్కరూ అభివృద్ధిలో పోటీపడాలి -పల్లా



**గాజువాక :పెన్ పవర్, ఫిబ్రవరి 04**

రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, గాజువాక శాసనసభ్యుడు

పల్లా శ్రీనివాసరావు చేతుల మీదుగా 86వ వార్డు బ్రహ్మవరత్ నగర్ కాలనీ వాసులు సొంత నిధులతో నిర్మించిన కల్వర్టును ప్రారంభించారు. వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నల్లూరు సూర్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి పల్లా శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పల్లా మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి పనులు జరగడం అభినందనీయం అని అన్నారు. స్థానికుల అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పనకు ఎల్లప్పుడూ తనవంతు కృషి చేస్తానని హామీఇచ్చారు. కార్యక్రమంలో వార్డు క్లస్టర్ ఇంచార్జ్ వేగుంట శ్రీనివాస్, జనసేన వార్డు అధ్యక్షులు కాదా శ్రీను, బిజెపి మండల అధ్యక్షులు అశోక్, వార్డు టిడిపి ప్రెసిడెంట్ కొర్లన రమేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ రాయుడు నాగేశ్వరరావు, కసాపు వెంకటేష్, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు మనపురం గణపతి, వార్డు బీసీ సెల్ అధ్యక్షులు సుబ్బయ్య, అధ్యక్షురాలు గుంపన వెంకటలక్ష్మి, వార్డు తెలుగు యువత అధ్యక్షుడు అరిపాక లక్ష్మణ్ వార్డు నాయకులు రమణారావు, గోవింద ప్రధాన్,శ్రీనివాస్,అప్పలనాయుడు, నాగేశ్వరరావు, చందన,బుర్ర లక్ష్మి, సుబ్బలక్ష్మి, అప్పలస్వామి, సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక సహాయక చర్యలపై అవగాహన కలిగి ఉండాలి.. జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, పార్వతీపురం. ఫిబ్రవరి 4 :** ప్రమాదాలు సంభవించినప్పుడు ప్రాణ, ఆస్తి నష్టాన్ని నివారించేందుకు ప్రతి ఒక్కరూ ప్రాథమిక సహాయక చర్యలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి విద్యార్థులకు సూచించారు. ప్రమాదం జరిగిన మొదటి కొన్ని నిమిషాలు ( గోల్డెన్ అవర్ ) అత్యంత కీలకమని, ఆ సమయంలో ధైర్యంగా వ్యవహరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. బుధవారం ఎం.ఆర్.పురం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో అగ్నిమాపక మరియు విపత్తు నిర్వహణ శాఖ, రెడ్ క్రాస్ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన "రెస్క్యూ మరియు ఫైర్ ఫైటింగ్ ఆపరేషన్స్" ప్రదర్శనను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా నిర్వహించిన ప్రదర్శనలో అగ్నిమాపక సిబ్బంది వివిధ రకాల అగ్ని ప్రమాదాలను ఎలా అదుపు చేయాలి, భవనాల్లో చిక్కుకున్న వారిని ఎలా సురక్షితంగా బయటకు తీసుకురావాలి (రెస్క్యూ) అనే అంశాలపై ప్రత్యక్షంగా చేసి చూపారు. మంటలు వ్యాపించి నప్పుడు గ్యాస్ సిలిండర్లను ఎలా ఆర్పాలి, ఫైర్ ఎక్స్‌టింగ్యుషర్లను ఎలా వాడాలనే అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పాలిటెక్నిక్ విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని, రెస్క్యూ ఆపరేషన్లలో ఉపయోగించే అత్యాధునిక పరికరాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి పి. సింహాచలం, కళాశాల ప్రిన్సిపాల్ ఉదయ్ కుమార్, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి కె. సాయి కృష్ణ చైతన్య, అధ్యాపకులు, అగ్నిమాపక సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాలకు పూర్వవైభవం తెస్తాం.. పీరుకట్ల విఠల్ రావు

6 కోట్లతో అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, శ్రీకాకుళం. ఫిబ్రవరి 04:**
జిల్లాలోని గ్రంథాలయాలను విజ్ఞాన నిలయాలుగా తీర్చిదిద్ది, వాటికి పూర్వవైభవం తీసుకువస్తామని జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు పీరుకట్ల విఠల్ రావు ఆశాభావం వ్యక్తం చేశారు. బుధవారం జిల్లా కేంద్ర గ్రంథాలయ సంస్థ కార్యాలయంలో ఆయన అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో 2026-27 సంవత్సరానికి గాను 6 కోట్ల బడ్జెట్‌కు ఆమోదించి, తదుపరి పౌర గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ వారికి తదుపరి ఆమోదం కోసం పంపుతున్నట్టు ప్రకటించారు. ఈ సందర్భంగా విఠల్ రావు మాట్లాడుతూ, గ్రంథాలయానికి వచ్చే పాఠకులకు, విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కార్పొరేట్ తరహాలో వసతులు కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. పదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న భవన మరమ్మతులు చేపట్టి, ఆకర్షణీయమైన రంగులతో గ్రంథాలయ రూపురేఖలు మారుస్తామన్నారు. చెదలు పట్టిన తలుపులు, పాత ఫర్నీచర్ స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయడంతో పాటు, పాఠకుల సౌకర్యార్థం ఆధునిక టాయిలెట్లు, స్వచ్ఛమైన తాగునీటి కోసం ఆర్ఓ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ముఖ్యంగా నిధుల కొరత వల్ల పెండింగ్‌లో ఉన్న జీతభత్యాలు, పెన్షన్ల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరిస్తామని, సిబ్బంది నైతిక స్థైర్యాన్ని పెంచుతామని భరోసా ఇచ్చారు. జిల్లాలోని 44 శాఖా గ్రంథాలయాలను అభివృద్ధి పథంలో నడిపించేందుకు అధికార యంత్రాంగం పూర్తి స్థాయిలో సహకరిస్తోందని ఆయన కొనియాడారు. ఈ సమావేశంలో జిల్లా సమాచార పౌర సంబంధాల కె.చెన్నకేశవ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వివిజిఎస్ శంకర్ రావు, డీఈఓ కార్యాలయ అసిస్టెంట్ కమిషనర్ చంద్రభూషణ్ రావు, వయోజన విద్య డిప్యూటీ డైరెక్టర్ ఎం.వెంకటరమణ పాల్గొన్నారు.

## నక్కపల్లి శివారులో పేకాట శిబిరంపై మెరుపు దాడి

12 మంది అరెస్ట్ -- రూ.73,670 నగదు, ఫోన్లు, బైకులు స్వాధీనం

**నక్కపల్లి, పెన్ పవర్, ఫిబ్రవరి 4 :** గ్రామీణ ప్రాంతాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్న అసాంఘిక కార్యకలాపాలపై అనకాపల్లి జిల్లా పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. ఈ క్రమంలో నక్కపల్లి మండలం చిన్న దొడ్డిగల్లు గ్రామ శివారులో అక్రమంగా నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై పోలీసులు మెరుపు దాడి చేసి 12 మందిని అరెస్ట్ చేశారు. ఈ దాడిలో రూ.73,670 నగదు, 13 సెల్ ఫోన్లు, 3 మోటార్ సైకిళ్లు సహా పేకాట ముక్కలను స్వాధీనం చేసుకున్నారు. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మరియు నర్సీపట్నం సబ్ డివిజన్ డీఎస్పీ పి.శ్రీనివాసరావు ఆదేశాల మేరకు ఈ దాడి చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. నక్కపల్లి పోలీస్ ఇన్స్పెక్టర్ మురళి నేతృత్వంలో ఎస్సై మల్లేశ్వరరావు మరియు సిబ్బంది, అందిన నమ్మదగిన సమాచారంతో చిన్న దొడ్డిగల్లు గ్రామ శివారులో పేకాట ఆడుతున్న వారిపై దాడి నిర్వహించారు.

పేకాటలో పాల్గొంటున్న 12 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకుని, వారి వద్ద ఉన్న నగదు, సెల్ ఫోన్లు, మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. పట్టుబడిన నిందితులపై నక్కపల్లి పోలీస్ స్టేషన్‌లో 9(1) ఏపీ గేమింగ్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో అక్రమ జూదం వంటి కార్యకలాపాలు యువతను తప్పుదారి పట్టిస్తూ, కుటుంబాలు ఆర్థికంగా నష్టపోయే పరిస్థితులకు దారితీస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. జూదం వంటి వ్యసనాలకు ప్రజలు దూరంగా ఉండాలని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై సమాచారం అందించిన వారికి గోప్యత కల్పిస్తామని పోలీసులు భరోసా ఇచ్చారు.

# తిరుమల లడ్డూ కల్తీ మహాపాపం





సనాతన ధర్మంపై వైసీపీ దాడి అంగ ప్రశాంతి తీవ్ర విమర్శలు


**ములగాడ పెన్ పవర్ ఫిబ్రవరి 04 :** శ్రీహరిపురంలోని వైష్ణవి ఫంక్షన్ హాల్లో జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన పత్రికా సమా వేశంలో పశ్చిమ నియోజకవర్గ జనసేన ఇన్‌చా ర్జ్ అంగ ప్రశాంతి వైసీపీ ప్రభుత్వంపై తీవ్రస్థాయి లో విమర్శలు గుప్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తిరుమల తిరుపతి వెం కటేశ్వర స్వామి కలియుగ దైవం అని, తిరు మల దర్శనానికి వెళ్లే ప్రతి భక్తుడి ఆధ్యాత్మిక అనుభూతిలో లడ్డూ ప్రసాదానికి ప్రత్యేక స్థానం ఉందన్నారు. అలాంటి పవిత్రమైన లడ్డూ ప్రసా దంలో కల్తీ జరిగిందని, జంతు కొవ్వు కలిసి నట్టు సర్వేల్లో తేలడం అత్యంత దుర్మార్గ మైన చర్య అని అన్నారు.పవన్ కళ్యాణ్ ఈ అంశాన్ని రాజకీయంగా కాకుండా, సనాతన ధర్మ పరిరక్షణ కోణంలో చూసి లడ్డూ కల్తీ మహాపాపమని భావించి ప్రజలకు నష్టం కలగకుండా ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టారని తెలిపారు. అయితే వైసీపీ నాయకులు పవన్ కళ్యాణ్ దీక్షను వక్రీకరిస్తూ అవహేళన చేయడం దుర్మార్గమైన రాజకీయమని మండిపడ్డారు.

ఇటీవల తిరుమల లడ్డూ ప్రసాదంపై వచ్చిన సిట్ నివేదికను సుప్రీంకోర్టు స్వయంగా సు మోటోగా స్వీకరించడం ఈ వ్యవహార తీవ్ర తకు నిదర్శనమని అన్నారు. సిట్ దర్యాప్తులో లడ్డూ తయారీలో నెయ్యి ఉపయోగించలేదని, బదులుగా మోనో గ్లిజరాయిడ్స్ అనే ప్రమాద కరమైన రసాయన పదార్థాలు ఉన్నట్టు నివే దికలో వెల్లడైందని గుర్తు చేశారు.వైసీపీ పా లనలో ఆవులు లేకుండానే డెయిరీల పేరుతో కల్తీ నెయ్యి సరఫరా చేసి, కిలో రూ.400కే నెయ్యి ఇచ్చిన ఘోరమైన అవినీతి జరిగిం దని ఆరోపించారు. 60 లక్షల కిలోల కల్తీ నెయ్యి సరఫరా చేసి దాదాపు 20 కోట్ల లడ్డూలు తయా రు చేశారన్నారు.జగన్మోహన్ రెడ్డికి సనాతన ధర్మంపై చిత్తశుద్ధి ఉంటే, సతీసమేతంగా బ్రహ్మోత్సవాలకు పట్టు వస్త్రాలు సమర్పిం చే సంప్రదాయాన్ని విస్మరించరని, కానీ ఆయన ఒక్కరోజు కూడా సతీసమేతంగా తిరు పతి దర్శనం చేయలేదని విమర్శించారు. తిరు పతి డిక్లరేషన్ సిద్ధాంతాన్ని కూడా ఆయన కాలరాసారని ఆరోపించారు.జగన్ పాలనలో అంతర్వేది, రామతీర్థం, కనకదుర్గ అమ్మవారి ఉత్సవ విగ్రహాలకు అపచారం జరిగితే బా ధ్యతారాహిత్యంగా స్పందించారని, ఇది సనా తన ధర్మంపై వైసీపీకి ఉన్న చిన్నచూపును స్పష్టంగా చూపిస్తోందని అంగ ప్రశాంతి అన్నారు.పవన్ కళ్యాణ్ అన్ని మతాలను గౌరవించాలని చెబుతుంటే, వైసీపీ మాత్రం మతాల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. తిరుమల లడ్డూ వ్యవహారంపై ఫ్లెక్సీలు పెడతారని తెలుగుదేశం పార్టీ నాయకులపై కేసులు పెట్టాలని ఫిర్యాదు లు ఇస్తున్నారని, కానీ జగన్ పాలనలో పవన్ కళ్యాణ్ పల్లకీలు మోస్తున్నట్లు ఫ్లెక్సీలు పెట్టినప్పుడు అల్లర్లు గుర్తుకు రాలేదా? అని ప్రశ్నించారు.మాజీ మంత్రి అంబటి రాంబాబు నోరు జారి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయు డిని దూషించడాన్ని ఖండించారు. పవన్ కళ్యాణ్ గురించి మాట్లాడే ముందు నోరు అదుపులో పెట్టుకోవాలని ఆమె హెచ్చ రించారు.వైసీపీ పార్టీ తిరుమల లడ్డూ కల్తీ అనే మహాపాపం చేసిందని, దీనికి ప్రజలే కాకుండా దైవసన్నిధిలో కూడా తప్పకుండా శిక్ష అనుభవించాల్సి వస్తుందని అంగ ప్రశాంతి హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జ్ అంగ ప్రశాంతి, 59వ వార్డు ఇన్‌చార్జ్ పుర్రి సురేష్, 58వ వార్డు ఇన్‌చార్జ్ ధర్మేంద్ర, 60వ వార్డు ఇన్‌చార్జ్ చంద్రమౌళి, 61వ వార్డు నాయకులు, హనుమాన్ టెంపుల్ ఆల య కమిటీ డైరెక్టర్ కిషోర్ పట్నాయక్, పైడిమాం బ అమ్మవారి దేవస్థానం డైరెక్టర్ వర్మ తదిత రులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు జేడీ ఫౌండేషన్ వినూత్న అడుగు

## కేంద్రీయ విద్యాలయం 2, జీవీఎంసీ హై స్కూల్‌లలో పెన్ డ్రాప్ బాక్స్‌ల ఏర్పాటు




**ములగాడ, పెన్ పవర్, జనవరి 04 :** పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా జేడీ ఫౌండేషన్ మరో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. నౌసేనా బాగ్‌లోని కేంద్రీయ విద్యాలయం--2 మరియు శ్రీహరిపురంలోని జీవీఎంసీ హై స్కూల్ ప్రాంగణాల్లో "స్టాప్ ల్యాండ్‌ఫిల్ -- డ్రాప్ యూజ్డ్ పెన్స్ హియర్" అనే సందేశంతో పెన్ డ్రాప్ బాక్స్‌లను ఏర్పాటు చేసింది.

ప్రతిరోజూ వందల సంఖ్యలో వినియోగించే ప్లాస్టిక్ పెన్నులు భూమిలో కరగక పర్యావర ణానికి తీవ్ర హాని కలిగిస్తున్న నేపథ్యంలో, వాడిన పెన్నులను నిర్లక్ష్యంగా పడేయకుండా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన డ్రాప్ బాక్స్‌లలో వేయాలని విద్యార్థులకు జేడీ ఫౌండేషన్ సభ్యులు అవగాహన కల్పించారు. ఈ సంద ర్భంగా ఆదిల్, వర్మ రాజు విద్యార్థులతో మా ట్లాడుతూ, చిన్నచిన్న ప్రయత్నాలే భవిష్యత్‌లో పెద్ద మార్పులకు దారి తీస్తాయని తెలిపారు.

అనంతరం స్కూల్ ఆవరణలో ఉన్న వాడిన ప్లాస్టిక్ పెన్నులను విద్యార్థులు, సిబ్బంది కలిసి సేకరించి డ్రాప్ బాక్స్‌లలో వేశారు. ఈ కార్యక్ర మం ద్వారా పర్యావరణ పరిరక్షణపై విద్యా ర్థుల్లో చైతన్యం పెరుగుతుందని ఫౌండేషన్ సభ్యులు పేర్కొన్నారు. భవిష్యత్‌లో విశాఖ మహానగరంలోని వివిధ పాఠశాలల్లో కూడా ఇలాంటి పెన్ డ్రాప్ బాక్స్‌లను ఏర్పాటు చేయ నున్నట్లు వారు వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో ఉభయ పాఠశాలల సిబ్బంది, జేడీ ఫౌండేషన్ మరియు జేడీ గ్రూప్ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# ఐఎఫ్ఆర్--2026కు విశాఖ సన్నద్ధం

### భద్రత--ట్రాఫిక్--మౌలిక వసతులపై కలెక్టర్ హరేంధిర ప్రసాద్ కఠిన ఆదేశాలు




**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఫిబ్రవరి 04 :**విశాఖ నగరంలో నిర్వహించనున్న అంతర్జాతీ య నౌకాదళ సమీక్ష ఐ.ఎఫ్.ఆర్ 2026, మిలాన్, అంతర్జాతీయ సిటీ పరేడ్ కార్యక్ర మాలను అత్యంత ప్రతిష్టాత్మకంగా, లోపాలు లేకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎం. ఎన్. హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదే శించారు. భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, మౌలిక వసతులు, వైద్య సేవలకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు.బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇండియన్ నేవీ, పో లీసు, కోస్ట్ గార్డు, వీఎంఆర్డీఏ తదితర విభాగాల ఉన్నతాధికారులతో కలెక్టర్ ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో కోస్ట్ గార్డు డీఐజీ రాజేష్ మిత్తల్, పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ, వీఎంఆర్డీఏ కమిషనర్ తేజ్ భరత్, జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి, డీసీపీలు, ఆర్డీవోలు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర పతి, కేంద్ర రక్షణ శాఖ మంత్రి, రాష్ట్ర గవర్నర్, ముఖ్యమంత్రి సహా పలువురు ప్రముఖులు హాజరుకానున్న నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లు అత్యంత పటిష్టంగా ఉండా లని సూచించారు. కార్యక్రమాలకు రెండు నుంచి మూడు లక్షల మంది ప్రజలు హాజ రయ్యే అవకాశం ఉన్నందున ట్రాఫిక్ నియంత్రణ, ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా సమన్వయంతో చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఫిబ్రవరి 17న రాష్ట్రపతి రాకతో కార్యక్రమాలు ప్రారంభమవుతాయని, 18న నౌకాదళ ఫ్లీట్ రివ్యూ, 19న ఉదయం మిలాన్ ప్రారంభోత్సవం, అదే రోజు సాయంత్రం ఆర్కే బీచ్ రోడ్డులో అంతర్జాతీయ సిటీ పరేడ్ నిర్వ హించనున్నట్లు తెలిపారు. సిటీ పరేడ్ మార్గంలో ఎల్ఈడి స్క్రీన్లు, పీఏ సిస్టమ్, గ్యాలరీలు, బారికేడింగ్, ప్రత్యేక పార్కింగ్ ప్రాంతాలు ఏర్పాటు చేయాలని సూచించారు.ప్రజల ని యంత్రణ కోసం వీఎంఆర్డీఏ పార్క్, వైఎంసీ ఏ, ఏయూ ఫుట్‌బాల్ గ్రౌండ్‌లను హోల్డింగ్ ఏరియాలుగా వినియోగించాలన్నారు. వైద్య సేవలు, అగ్నిమాపక ఏర్పాట్లు, తాగునీరు, మొబైల్ టాయిలెట్లు, పరిశుభ్రత చర్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సంబంధిత శాఖలను ఆదేశించారు. బీచ్ రోడ్ సుందరీకరణ, అలంకార దీపాల ఏర్పాట్లు వేగవంతం చేయాలని చెప్పారు.ఫిబ్రవరి 17 నుంచి పూర్తి స్థాయిలో కంట్రోల్ రూమ్ పనిచేస్తుందని, అవసరమైతే కార్యక్రమ వేదికల వద్ద ప్రత్యేక కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేస్తామని కలెక్టర్ తెలిపారు. సిటీ పరేడ్ సమయంలో జగదాంబ నుంచి పార్క్ హోటల్ జంక్షన్ వరకు బస్సుల రాకపోకలు సజావుగా నిర్వహించాలని, ప్రజల కు అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకో వాలని ఆదేశించారు. మిలాన్ విలేజ్, క్రూయిజ్ ప్రాంతాల్లో స్టాళ్ల ఏర్పాటు చేయాలని తెలిపారు. అన్ని శాఖల అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థా యి పర్యటనలు నిర్వహించి ఏర్పాట్లను పర్యవేక్షించాలని సూచించారు.

సీసీటీవీ, లైవ్ మానిటరింగ్ తప్పనిసరి పోలీస్ కమిషనర్

ప్రజా భద్రత దృష్ట్యా సీసీటీవీ కెమెరాలు, నైట్ విజన్ పరికరాలు ఏర్పాటు చేసి కంట్రోల్ రూమ్ ద్వారా లైవ్ మానిటరింగ్ నిర్వహిం చాల్సిన అవసరం ఉందని పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ తెలిపారు. కార్యక్రమాల సమయంలో నో-డ్రోన్, నో-కైట్ జోన్ అమలు చేస్తామని స్పష్టం చేశారు. పార్కింగ్ ప్రాంతాలు, ప్రముఖులు ప్రయాణించే ప్రధాన రహదారుల్లో లైటింగ్ సదుపాయాలు కల్పించాలని సూచించారు.

ఈ సమావేశంలో ఇండియన్ నేవీ సహా వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పొ. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## పరిశ్రమల భద్రతపై రాజీ వద్దు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్




**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, శ్రీకాకుళం. ఫిబ్రవరి 04:** జిల్లాలోని రసాయన పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాల అమలు రాజీవద్దని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ కఠిన ఆదేశాలు జారీ చేశారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన 'జిల్లా సంక్షోభ నివారణ బృందం' సమావేశంలో ఆయన జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ.. పరిశ్రమల్లో ప్రమాదాల నివారణకు థర్డ్ పార్టీ సేఫ్టీ ఆడిట్ సిఫార్సులను యుద్ధప్రతిపాదికన అమలు చేయాలన్నారు. పైడిభీమవరంలోని శ్రేయాస్ ఇండస్ట్రీస్‌లో ఉన్న మిథనాల్ నిల్వ సామర్థ్యాన్ని కమిటీ పరిశీలించాలన్నారు. పరిశ్రమల్లో విష వాయువుల లీకేజీని గుర్తించేలా పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ నిరంతరం నిఘా ఉంచాలని, అత్యవసర సమయాల్లో స్పందించేందుకు వీలుగా ఆన్-సైట్ ఎమర్జెన్సీ ప్లాన్‌లను సిద్ధం చేయాలని కలెక్టర్ సూచించారు. పరిశ్రమల సమీప గ్రామాల ప్రజలకు, కార్మికులకు ప్రమాదాలపై అవగాహన కల్పించడంతో పాటు, ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్‌లకు జిల్లా అగ్నిమాపక అధికారి ఆధ్వర్యంలో శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. ఈ సమావేశంలో విశాఖపట్నం ఫ్యాక్టరీల జాయింట్ చీఫ్ ఇన్‌స్పెక్టర్ జె.శివశంకర్ రెడ్డి, జిల్లా డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ బి.రాంబాబు, డీఐసీ జనరల్ మేనేజర్ రఘునాథ్ పాల్గొన్నారు. అలాగే ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ కమాండెంట్లతో పాటు అరోయాక్టివ్ ఫార్మా, శ్రేయాస్ ఇండస్ట్రీస్, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్, ఆప్టోరియా ఫార్మా వంటి ప్రధాన పరిశ్రమల ప్రతినిధులు, భద్రతా అధికారులు హాజరయ్యారు.

## ప్రజల భద్రత, నేరాల నియంత్రణలో సిసి కెమెరాల పాత్ర ఎనలేనిది జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్




**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, విజయనగరం. పిబ్రవరి 04:** ప్రజల భద్రత, నేరాల నియంత్రణలోను, శాంతిభద్రత పరిరక్షణలోను సిసి కెమెరాల పాత్ర ఎన లేనిదని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ అన్నారు. ప్రజల భద్రతలో సిసి కెమెరాల పాత్రను గుర్తించి, వాటిని ఏర్పాటు చేసేందుకు ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని కోరారు. ప్రజల భద్రత, నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ, నేరాలను ఛేధించుటలోను సిసి కెమెరాలు క్రియాశీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు. పబ్లిక్ మరియు ప్రైవేటు స్థలాల్లో సిసి కెమెరాలు ఏర్పాటుతో చోరీలు, దొంగతనాలు, ఇతర నేరాలు జరగకుండా నియంత్రించవచ్చునన్నారు. ఒకవేళ నేరం జరిగితే నేరం జరిగిన తీరును సిసి కెమెరాలు రికార్డు చేయడం వలన, ఫుటేజులు పరిశీలించి, వాటి ఆధారంగా కేసుల దర్యాప్తు చేపట్టడం, నేరస్థులను గుర్తించి, ఆయా కేసులను ఛేధించే అవకాశం ఉంటుందన్నారు. కొన్ని సందర్భాల్లో సిసి ఫుటేజులు ఆధారంగా సాక్ష్యాల సేకరణకు, కార్యాలయాల్లో, వ్యాపార లావాదేవీల్లో పర్యవేక్షణకు సిసి కెమెరాలు ఎంతగానో ఉపయోగ పడతాయన్నారు. పాఠశాలలు, ఆసుపత్రుల్లోను, ముఖ్య కూడళ్ళలోను, వాణిజ్య సముదాయాలు, అపార్టుమెంట్లులో నాణ్యమైన సిసి కెమెరాలను ఏర్పాటు చేయడం వలన ప్రజల భద్రతకు భరోసా లభిస్తుందన్నారు. మత కలహాలను, దొంగతనాలను నియంత్రించుటలో భాగంగా దేవాలయాలు, చర్చిలు, మసీదుల వద్ద కూడా సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించామన్నారు. అదే విధంగా దేవతామూర్తులు, దేశ నాయకుల విగ్రహాల భద్రతకు సిసి కెమెరాల పర్యవేక్షణ అవసరమన్నారు. సిసి కెమెరాల ప్రాధాన్యతను ప్రజలకు, అపార్టుమెంటు వాసులు, ప్రార్ధన మందిరాల యజమానులకు వివరించి, ప్రజల భద్రత దృష్ట్యా స్వచ్ఛందంగా సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకొనే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఇందులో భాగంగా ప్రజలకు క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించేందుకు మహిళా పోలీసుల సేవలను వినియోగించుకోవాలని పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. జిల్లాలో నూతనంగా ఇప్పటి వరకు స్థానికుల సహకారంతో 3500 సిసి కెమెరాలను ఏర్పాటు చేసామని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ తెలిపారు.

సిసి కెమెరాల ఏర్పాటు ప్రక్రియను ఆయా సబ్ డివిజను అధికారులు ప్రతీ రోజూ పర్యవేక్షించాలని విజయనగరం డిఎస్పీ ఆర్.గోవిందరావు, బొబ్బిలి డిఎస్పీ జి. భవ్యరెడ్డి, చీపురుపల్లి డిఎస్పీ ఎస్.రాఘవులును జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ ఆదేశించారు.

## పెండింగ్ ఇళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలి.....

* జిల్లా హౌసింగ్ ఈఈ ఎన్.శ్రీనివాసరావు.......




**నాతవరం పెన్ పవర్ (ఫిబ్రవరి 04):** మార్చి 31 నాటికి ప్రధానమంత్రి అవాస యోజన (పిఎంఏవై) కింద మంజూరైన గృహాలను పూర్తి చేసేలా అన్ని చర్యలు చేపట్టాలని జిల్లా హౌసింగ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎన్.శ్రీనివాసరావు అధికారులను ఆదేశించారు.

బుధవారం నాతవరం మండల ఎంపిడిఓ కార్యాలయంలో హౌసింగ్ శాఖ సిబ్బంది, ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా మండలంలో మొత్తం 478 పిఎంఏవై గృహాలు ఇంకా పెండింగ్‌లో ఉన్నట్లు తెలిపారు. వీటిని నిర్ణీత గడువులోగా పూర్తి చేసేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించి క్షేత్రస్థాయిలో పనులను వేగవంతం చేయాలని సూచించారు. ప్రతి గ్రామంలో గృహ నిర్మాణాల పురోగతిని రోజువారీగా పర్యవేక్షించాలని, లబ్ధిదారులతో సమన్వయం పెంచుకొని పనుల్లో జాప్యం లేకుండా చూడాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ లక్ష్యాలను సకాలంలో సాధించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని హితవు పలికారు.

ఈ సమావేశంలో నాతవరం ఎంపిడిఓ ఎంఎస్.శ్రీనివాస్, హౌసింగ్ ఏఈ పి.జోగారావు, మండల పరిషత్ ఏవో పార్ధసారధి తదితర అధికారులు పాల్గొన్నారు.

## గ్రూప్--2 విజేతకు సన్మానం



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, ఫిబ్రవరి 4:**ఇటీవల విడుదలైన గ్రూప్--2 ఫలితాల్లో గూడెంకొత్తవీధిలో తహసీల్దార్ కార్యాలయంలో అటెండర్‌గా పనిచేస్తున్న రెడ్డి ధర్మయ్య కుమార్తె రెడ్డి విజయశాంతి సహాయ సెక్షన్ అధికారిగా ఎంపికయ్యారు.ఈ సందర్భంగా శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో విజేత రెడ్డి విజయశాంతిని తహసీల్దార్ హెచ్. అన్నాజీ రావు మరియు కార్యాలయ సిబ్బంది ఘనంగా సన్మానించారు. అలాగే ఆమె తండ్రి ధర్మయ్యను కూడా అభినందించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దారులు దుమంతి సత్యనారాయణ,సీతారాం, ఆర్ఐ బాలమజ్జి,సీనియర్ అసిస్టెంట్ సాగిన చిన్నయ్య పడాల్ పాటుతో పాటు సిబ్బంది, ఐసిడిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పి. బోనంగి పరిధిలో బరితెగిస్తున్న రియల్ వ్యాపారులు.





**పంట పొలాల్లో బూడిద...**

**ల్యాండ్ కన్వర్షన్ లేకుండానే వ్యవసాయ భూములను చదును చేస్తున్న వైనం.**

**రైతులకు నష్టం కలిగిస్తున్న బూడిద.**


**బూడిద పడిన గడ్డి మేసి అనారోగ్యం పాలవుతున్న పశువులు.**

**చోద్యం చూస్తున్న అధికారులు.**

**పరవాడ (పెన్ పవర్) ఫిబ్రవరి 4:** అనకాపల్లి జిల్లా, పరవాడ మండలం పి.బోనంగి పరిధిలో అక్రమ లేఔట్లు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. ఈ ప్రాంతం రోజు రోజుకి అభివృద్ధి చెందుతూ ఉండడంతో ఇళ్ళ స్థలాలకు డిమాండ్ పెరిగింది. దీనిని ఆసరాగా చేసుకొని కొంత మంది అక్రమార్కులు వ్యవసాయ భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారాలకు అడ్డగా మార్చేశారు. ల్యాండ్ కన్వర్షన్ , పంచాయతీ అనుమతులు లేకుండానే వ్యవసాయ భూముల్లో రియల్ ఎస్టేట్ లే అవుట్లను ఏర్పాటుచేసి నివాస స్థలాలను ప్లాట్లుగ విభజించి అమ్మకాలు సాగిస్తున్నారు.

అమాయక ప్రజలు అక్రమ వెంచర్లలో స్థలాలు కొని మోసపోతున్నారు. ల్యాండ్ కన్వర్షన్ లేకపోవడంతో నివాస స్థల్లాలను రెగ్యులైజేషన్ చేయడానికి అధికారులు నిరాకరిస్తున్నారు. చేసేదిలేక అనాదికార లే అవుట్లో ప్లాట్ కొనుక్కున్న యజమాని ల్యాండ్ కన్వర్షన్ చేసుకునే దుస్థితిని కల్పిస్తున్నారు. అప్పుడు పెద్ద మొత్తంలో ప్లాట్లు కొనుక్కున్న అమాయకుల చేతి డబ్బులు ఊడుతున్నాయి. వ్యవసాయ భూముల్లో వెంచర్ వేయాలంటే వ్యవసాయ యేతర భూమిగా కన్వర్షన్ చేయాలి. ల్యాండ్ కన్వర్షన్ చేస్తే రాష్ట్ర ప్రభుత్వానికి భారీ మొత్తంలో ఆదాయం సమకూరుతుంది. ఇది వ్యేయ ప్రయాసలతో కూడుకున్న పని కావడంతో అక్రమార్కులు దొడ్డిదారిన ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ ప్లాట్లను విక్రయిస్తున్నారు. సమాచారం ఉన్నా అటు పంచాయతీ ఇటు రెవెన్యూ అధికారులు చోద్యం చూస్తున్నారే తప్ప చర్యలు తీసుకోవడం లేదు. ఫలితంగా వ్యవసాయ భూముల్లో ప్లాట్లు కొన్న అమాయక ప్రజలు మోసపోవడమే కాకుండా ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతుంది. ముఖ్యంగా పీ. బోనంగి పంచాయతీ వెనక భాగంలోని సుమారు 7 ఎకరాలకు పైగా రియల్ ఎస్టేట్ వ్యాపారులు రైతుల నుండి డెవలప్మెంట్ పేరుతో అగ్రిమెంట్లు చేసుకున్నారు. అయితే వ్యవసాయ భూమి ఇవ్వడానికి నిరాకరిస్తున్న రైతులను బెదిరించే స్థాయికి దిగారు. ఈ పంచాయతీ పరిధిలో రైతుల నుండి కల్లబొల్లి కబుర్లు చెప్పి డెవలప్మెంట్ పేరుతో భూములు సేకరించడం ఎవరైతే భూములు ఇవ్వడానికి నిరాకరిస్తారో వారు చుట్టూ ఉన్న భూములకు సంబంధించిన రైతులతో అగ్రిమెంట్ కుదుర్చుకోవడం పరిపాటిగా మారింది. భూములు నిరాకరించిన రైతుల చుట్టూ ఉన్న భూములు రియల్ ఎస్టేట్ వ్యాపారులు హస్త గతం చేసుకోవడం ఒక ఎత్తు అయితే భూములను డెవలప్మెంట్ కి ఇవ్వడానికి నిరాకరించిన రైతులను మీ చుట్టూ ఉన్న భూములు మా ఆధీనంలో ఉన్నాయి భూములు ఇవ్వకపోతే చుట్టూ మా భూములు ఉన్నాయి కాబట్టి మీ భూమి లోకి వెళ్లకుండా ట్రెంచులు కొడతామని బెదిరించి ఆ భూములను కూడా హస్తగతం చేసుకునే ప్రణాళికలను రచిస్తున్నారు. వ్యవసాయ భూముల్లో లేఅవుట్ వేయాలంటే ముందుగా ఆ భూమికి సంబంధించి ప్రభుత్వానికి నాలా కట్టి వ్యవసాయ యేతర భూమిగా కన్వర్ట్ చేయవలసి ఉంటుంది. ల్యాండ్ కన్వర్షన్ చేసే సమయంలో అధికారులు రైతులకు దారి (రస్తా) చూపించకుండా కన్వర్ట్ చేసే అవకాశం లేదు. నిబంధనలు అన్నీ పక్కా ఉంటే పంచాయతీ అధికారుల సిఫార్సుతో విఎంఆర్డిఏ కి లేఅవుట్ కోసం అనుమతులు పొందవలసి ఉంటుంది. అవేమీ లేకుండానే బోనంగి పంచాయతీ పరిధిలో అక్రమార్కులు అధికారులను ప్రసన్నం చేసుకుని తమదైన శైలిలో వ్యవసాయ భూములను చదును చేస్తున్నారు. అయితే చదును చేసే క్రమంలో నిబంధనలకు పాత్ర వేస్తూ మట్టితో కాకుండా సింహాద్రి ఎన్టీపీసీ నుండి వెలువడే ఫ్లాయాస్ బూడిదతో చదును చేస్తున్నారు. ఆ బూడిది కాస్త చుట్టుపక్కల రైతులు తాలూకా పంటలపై పడి పర్యావరణం నష్టం కలిగిస్తుంది. బూడిద పంట పొలాల చుట్టూ ఉన్న గడ్డిపై పడడం ఆ గడ్డిని మేయడానికి వెళుతున్న పశువులు అనారోగ్యం పాలవుతున్నాయి. దీనికి తోడు అనుమతులు లేని లేఅవుట్ లో ప్లాట్లు కొని ప్రజలు నష్టపోకుండా చూడాల్సిన అధికారులు అక్రమార్కులతో చేతులు కలిపి సొమ్ములు వెనకేసుకుంటున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. పర్యావరణానికి విగాథం కలిగించే పనులు చేస్తున్నా అటు పంచాయతి అధికారులు గానీ, ఇటు పిసిపి ,రెవెన్యూ అధికారులు గానీ కన్నెత్తి చూడకపోవడం విమర్శలకు తావిస్తోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పి.బోనంగి పంచాయతీలో రియల్ ఎస్టేట్ పేరుతో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. లేని పక్షంలో జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేయడానికి వెనకాడబోమని ప్రజాసంఘాలు హెచ్చరిస్తున్నాయి





# బంటుపల్లి సత్యవతి అకాల మరణం


- సిరమ్మ ప్రగాఢ సంతాపం
- గొట్టుపల్లిలో కుటుంబాన్ని పరామర్శించిన వైఎస్ఆర్‌సీపీ నేత

**బిమిలి, పెన్ పవర్, ఫిబ్రవరి 04 :** ఆనందపురం మండలం గొట్టుపల్లి గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ బంటుపల్లి శంకర్ నాయుడు గారి మాతృమూర్తి బంటుపల్లి సత్యవతి అకాల మరణం పట్ల ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు చిన్న శ్రీను గారి కుమార్తె సిరమ్మ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. మరణవార్త తెలిసిన వెంటనే సిరమ్మ గొట్టుపల్లిలోని వారి స్వగ్రామానికి చేరుకుని మృతదేహానికి పూలమాల వేసి ఘన నివా ళులు అర్పించారు. అనంతరం తీవ్ర దుఃఖంలో ఉన్న శంకర్ నాయుడుని, కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ విషాద సమయంలో ఆ కుటుం బానికి భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాల ని ఆమె ఆకాంక్షించారు. సత్యవతి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.
ఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్ఆర్‌సీపీ నాయ కులు, కార్యకర్తలు,



గ్రామ ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొని కుటుంబానికి తమ సానుభూతిని తెలిపారు.

## తెలుగు సినీ గౌరవానికి ప్రతీక మురళీమోహన్: గంటా ప్రశంసలు




**బిమిలి, పెన్ పవర్, ఫిబ్రవరి 04 :** కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పద్మశ్రీ పురస్కారంతో సత్కృతులైన ప్రముఖ సినీ నటుడు, నిర్మాత మాగంటి మురళీమోహన్‌కు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. హైదరాబాద్‌లో బుధవారం నిర్వహించిన ఒక కార్యక్రమంలో మురళీమోహన్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంటా మాట్లాడుతూ, దశాబ్దాలుగా సినీ రంగానికి మురళీమోహన్ అందించిన సేవలు అపూర్వమని కొనియాడారు. ఆయనకు పద్మశ్రీ పురస్కారం ప్రకటించడం తెలుగు సినీ పరిశ్రమకు దక్కిన గౌరవమేనని అన్నారు. క్రమశిక్షణ, అంకితభావానికి ప్రతీకగా నిలిచిన మురళీమోహన్ జీవన ప్రయాణం యువతకు, సినీ రంగానికి ఆదర్శంగా నిలుస్తుందన్నారు. భవిష్యత్తులో కూడా ఆయన సేవలు మరింత మందికి స్ఫూర్తినివ్వాలని ఆకాంక్షించారు.

## రంపుల, దేవరపల్లి గ్రామాల్లో రేషన్ దుకాణాలను పరిశీలించిన తహసీల్దార్



**గూడెం కొత్త వీధి, పెన్ పవర్, ఫిబ్రవరి 4:** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గూడెం కొత్త వీధి మండలంలో రంపుల మరియు దేవరపల్లి గ్రామాల్లోని రేషన్ దుకాణాలను తహసీల్దార్ హెచ్. అన్నాజీ రావు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎఫ్‌పీ షాపుల స్టాక్ స్థితిని తనిఖీ చేశారు. అలాగే రేషన్ కార్డుదారులతో మాట్లాడి, ఐవీఆర్ఎస్ ఫీడ్‌బ్యాక్‌కు సంబంధించిన అంశాలపై అవగాహన కల్పించారు. ఐవీఆర్ఎస్ కాల్స్‌కు సముచితంగా స్పందించి, తమ అభిప్రాయాలను తెలియజేయాలని కార్డుదారులను కోరారు.

## జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శిని మర్యాదపూర్వకంగా కలిసిన గబులంగి గణేష్




**గూడెం కొత్తవీధి, పెన్ పవర్, ఫిబ్రవరి 4:** మంగళగిరిలోని జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి రామ్ తల్లూరిని గూడెం కొత్త వీధి మండలం, రింతాడా పంచాయతీకి చెందిన జనసేన పార్టీ పంచాయతీ ప్రధాన కార్యదర్శి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు స్థానిక అంశాలపై చర్చించినట్లు సమాచారం.

## ఆదిత్య యూనివర్సిటీ కి లింక్డ్ఇన్ టాలెంట్ ఇండియా 2025 అవార్డు



**గండేపల్లి, పెన్ పవర్, ఫిబ్రవరి ,4 :** గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ: ఆదిత్య యూనివర్సిటీ కి లింక్డ్ఇన్ టాలెంట్ ఇండియా 2025 అవార్డు ను ప్రధానం చేసినట్టు ఛాన్సలర్ డా. నల్లమిల్లి శేషారెడ్డి తెలియజేసారు. ఈ అవార్డును ముంబై లోని జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్లో జరిగిన లింక్డ్ఇన్ టాలెంట్ కనెక్ట్ సెషన్ ఇండియా 2026 కార్యక్రమంలో ప్రో-ఛాన్సలర్ డా. ఎన్. సతీష్ రెడ్డి ఈ ప్రతిష్టాత్మక అవార్డు అందుకున్నారు అని డా. శేషారెడ్డి అన్నారు. యూనివర్సిటీ ఈ అవార్డు రావడానికి కృషి చేసిన ఉపాధ్యాయ సిబ్బంది కి ఆయన అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా డా. ఎన్. సతీష్ రెడ్డి మాట్లాడుతూ లింక్డ్ ఇన్ ద్వారా తమ యూనివర్సిటీ విద్యార్థులు అత్యధిక సర్టిఫికేషన్ కోర్సులలో శిక్షణ పొందినందుకు గాను ఈ అవార్డు లభించింది అన్నారు. మూడవ మరియు నాల్గవ సంవత్సరం బిటెక్ విద్యార్థులకు అత్యధిక మందికి ఈ కోర్సులలో సర్టిఫికేషన్ పొందినందుకు గాను ఈ ప్రతిష్టాకరమైన గుర్తింపు లభించింది అన్నారు. విద్యార్థులకు వివిధ కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు పొందుటకు ఈ సర్టిఫికేషన్ కోర్సులు ఎంతో ఉపయోగపడతాయని డా. సతీష్ రెడ్డి తెలియజేసారు. తమ యూనివర్సిటీకి అవార్డు రావడం పట్ల ప్రో.ఛాన్సలర్ డా. ఎం.శ్రీనివాస రెడ్డి, వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ .ఎం.బి. శ్రీనివాస్,ప్రో.వైస్ ఛాన్సలర్లు డా. ఏ. రమేష్,డా. ఎస్. రమాశ్రీ,డా. రవి తంగజమ్ , రిజిస్ట్రార్ డా. జి. సురేష్ వివిధ విభాగాల డీన్ లు ఆనందం వ్యక్తం చేశారు.

# క్యాన్సర్ పై అవగాహన అవసరం






- ముంచంగిపుట్టులో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ అవగాహన ర్యాలీ.
- ప్రతీ ఏడది ఫిబ్రవరి 4న ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం.
- సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరిండెంట్ డాక్టర్ వివేక్ నాయక్.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఫిబ్రవరి 04.** క్యాన్సర్ పై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమని, క్యాన్సర్ మహమ్మారిని అడ్డుకోవడం అసాధ్యం కాదని, క్యాన్సర్ మరణాలు అరికట్ట వచ్చానీ ముంచంగిపుట్టు సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరిండెంట్ డాక్టర్ వివేక్ నాయక్ అన్నారు. బుధవారం ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని మండల కేంద్రంలో స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నుండి నాలుగు రోడ్ల కూడలి వరకు భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వివేక్ మాట్లాడుతూ.. క్యాన్సర్ పై అవగాహన కల్పించేందుకు ప్రతీ ఏడది ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని ఫిబ్రవరి 4న ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్వహిస్తుందన్నారు. ఈ నేపథ్యంలోనే బాలురు, బాలికల ఆశ్రమ పాఠశాలల విద్యార్థులకు, ప్రజలకు క్యాన్సర్ యొక్క లక్షణాలు, దాని చికిత్సను గూర్చి అవగాహన కార్యక్రమం నిర్వహించమన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన క్యాన్సర్ అవగాహన కార్యక్రమంలో క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధి గురించి ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలనీ, క్యాన్సర్ రహిత సమాజం కోసం అందరూ పాటుపడాలని డాక్టర్ వివేక్ తెలిపారు. సరైన అవగాహనతో క్యాన్సర్ మహమ్మారిని, క్యాన్సర్ మరణాలను అరికట్టవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు ఆదిత్య, ధరణి, ఎస్ ఎన్ సియు వైద్యులు ఆదిత్య వర్మ, హెడ్ నర్స్ సింహాచలం, ఫార్మసి ఆఫీసర్ రమేష్, ఎన్ సి డి స్టాఫ్ నర్స్ సంధ్యారాణి, డిఈఓ వంశీకృష్ణ, ఆసుపత్రి సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆర్మ్డ్ రిజర్వ్ పోలీస్ సిబ్బంది నైపుణ్యాభివృద్ధికి వార్షిక మొబిలైజేషన్ కీలకం

### అనకాపల్లి జిల్లా అదనపు ఎస్పీ ఎం. దేవ ప్రసాద్






**విశాఖపట్నం, కైలాసగిరి, ఫిబ్రవరి 04:** అనకాపల్లి జిల్లా పోలీస్ శాఖలోని ఆర్మ్డ్ రిజర్వ్ (ఏ.ఆర్) పోలీస్ సిబ్బంది వృత్తి నైపుణ్యాలు, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసాన్ని మరింత పెంపొందించాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న వార్షిక మొబిలైజేషన్ రీఫ్రెష్ ట్రైనింగ్ కార్యక్రమం బుధవారం విశాఖపట్నం కైలాసగిరి పోలీస్ కవాతు మైదానంలో ఘనంగా ప్రారంభమైంది. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్ ఆదేశాల మేరకు ఈ శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా అదనపు ఎస్పీ ఎం. దేవ ప్రసాద్ ప్రారంభించారు.


ఈ సందర్భంగా ఆయన పోలీస్ సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ, పోలీస్ విధులు అత్యంత బాధ్యతాయుతమైనవని, మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా సిబ్బంది ఎప్పటికప్పుడు తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ వార్షిక మొబిలైజేషన్ శిక్షణలో భాగంగా ఏ.ఆర్ పోలీసులకు 15 రోజుల పాటు ప్రత్యేక రీఫ్రెష్ ట్రైనింగ్ అందించనున్నారు.

అత్యవసర పరిస్థితుల్లో వేగంగా, సమర్థవంతంగా స్పందించేలా సిబ్బందిని సిద్ధం చేయడం ఈ శిక్షణ ప్రధాన లక్ష్యంగా అధికారులు పేర్కొన్నారు. శిక్షణలో ఇండోర్ మరియు అవుట్‌డోర్ క్లాసులు, సర్వీస్ రూల్స్, క్రమశిక్షణ, వ్యూహాత్మక ప్రణాళికలు (టాక్టికల్ ప్లానింగ్), ఫిజికల్ ఫిట్‌నెస్, ఫీల్డ్ లెవెల్ సవాళ్లను ఎదుర్కొనే విధానాలపై నిపుణుల ద్వారా అవగాహన కల్పించనున్నారు.

ఈ శిక్షణ సిబ్బందికి విధి నిర్వహణలో మరింత నైపుణ్యం సాధించడానికి దోహదపడుతుందని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ ఎం. దేవ ప్రసాద్ మాట్లాడుతూ, "పోలీస్ విధుల్లో ఒత్తిడి సహజం. అలాంటి పరిస్థితుల్లో ఈ రీఫ్రెష్ ట్రైనింగ్ సిబ్బందిలో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది. ప్రతి సిబ్బంది క్రమశిక్షణతో శిక్షణను స్వీకరించి తన వృత్తి నైపుణ్యాలను మరింత పదును పెట్టుకోవాలి" అని సూచించారు.

విధులతో పాటు కుటుంబ సంక్షేమం, పిల్లల విద్యపై కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన హితవు పలికారు. శిక్షణా కార్యక్రమ వివరాలను ఏ.ఆర్ ఆర్.ఐ శ్రీ బి. రామకృష్ణారావు వివరించారు. అదనపు ఎస్పీ గారి సందేశం పోలీస్ సిబ్బందిలో కొత్త ఉత్సాహాన్ని నింపిందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ రిజర్వ్ ఇన్స్పెక్టర్లు రామకృష్ణారావు, మన్మథరావు, రమణమూర్తి, సంజీవరావు, ఆర్.ఎస్.ఐ ఆదినారాయణతో పాటు ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కడుగుల, వంచుల గ్రామాల్లో పర్యటించిన ఎంపీడీవో






**గూడెం కొత్త వీధి, పెన్ పవర్, ఫిబ్రవరి 4:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం వంచుల పంచాయతీ కడుగుల గ్రామంలోని పాఠశాలను ఎంపీడీవో బిహెచ్వి రమణబాబు సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు తమ విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని సూచించారు. అనంతరం వంచుల గ్రామంలోని గ్రామ వెల్‌నెస్ సెంటర్‌ను మరియు సచివాలయాన్ని పరిశీలించారు. సిబ్బంది తమ విధులను సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో వి.జగదీష్, వీఆర్వో పాతును అచ్చిబాబు, పంచాయితీ కార్యదర్శి శివ తదితరులు పాల్గొన్నారు.

## కొండవాలు ప్రాంత సమస్యల పరిష్కారానికి జీవీఎంసీ కమిషనర్‌కు వినతి

**48వ వార్డు పర్యటనకు ఎమ్మెల్యేతో కలిసి కమిషనర్‌ను ఆహ్వానించిన గంకల కవిత అప్పారావు యాదవ్**





**విశాఖ పెన్ పవర్ ఫిబ్రవరి 4:** జీవీఎంసీ కౌన్సిల్ హాల్‌లో బుధవారం నిర్వహించిన బడ్జెట్ సమావేశంలో జీవీఎంసీ 48వ వార్డు కార్పొరేటర్, జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, బీజేపీ ఫ్లోర్ లీడర్ గంకల కవిత అప్పారావు యాదవ్ పాల్గొన్నారు.
బడ్జెట్ సమావేశం అనంతరం 48వ వార్డులో నెలకొన్న పలు సమస్యలపై ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజుతో కలిసి జీవీఎంసీ కమిషనర్‌ను కలిసి వార్డు పర్యటన చేయాలని కోరారు. ఈ సందర్భంగా వార్డులోని మహాత్మా గాంధీ నగర్, జవహర్‌లాల్ నెహ్రూ నగర్, బాపూజీ నగర్ ప్రాంతాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు మరమ్మత్తులకు గురయ్యాయని, వాటి సమస్యలను పరిష్కరించాలని వినతిపెట్టారు.
ఇందిరా నగర్--5లో సామాజిక భవనం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వరుణ్ బజాజ్ షోరూమ్ వెనుక భాగంలో సామాజిక భవనం నిర్మాణం చేపట్టాలని కోరారు. అలాగే వార్డులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, స్మశాన వాటికను జీవీఎంసీ నిధులతో అభివృద్ధి చేసినప్పటికీ సెక్యూరిటీ లేకపోవడంతో ఆకతాయిలు, మందుబాబులు ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేస్తున్నారని తెలిపారు. దీనిని నివారించేందుకు ఆరోగ్య కేంద్రం, స్మశాన వాటిక వద్ద సెక్యూరిటీ గార్డులు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కోరారు. ప్రధాన జంక్షన్లలో కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు.
వార్డులో పలు చోట్ల రోడ్లు, ప్రధాన డ్రైనేజీలు దెబ్బతినడంతో వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వర్షాకాలంలో సమస్య మరింత తీవ్రమవుతోందని పేర్కొన్నారు. దీనికి పరిష్కారంగా పలు ప్రాంతాల్లో నూతన డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టాలని కోరారు.
ఇప్పటివరకు టెండర్లు దక్కించుకున్న కొన్ని పనులు ప్రారంభం కాకపోవడంపై దృష్టి సారించిన ఆమె, సంబంధిత గుత్తేదారులు తక్షణమే పనులు ప్రారంభించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. అలాగే వార్డు అభివృద్ధికి అవసరమైన కొత్త పనుల కోసం నూతనంగా టెండర్లు పిలవాలని సూచించారు.
48వ వార్డులో పర్యటించి క్షేత్రస్థాయిలో సమస్యలను పరిశీలించి, అవసరమైన మౌలిక వసతుల అభివృద్ధిపై చర్యలు తీసుకోవాలని మేయర్, జీవీఎంసీ కమిషనర్‌లను కోరినట్లు గంకల కవిత అప్పారావు యాదవ్ తెలిపారు. ఆమె వినతిపై జీవీఎంసీ కమిషనర్ సానుకూలంగా స్పందించినట్లు పేర్కొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com